తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
04 మే 2026
పేజీలు : 8

### వాడిపోతున్న కూరగాయలు..

# ఆరిపోతున్న గొంతు



వార్తా మెయిన్ పేజీలో..

### జ్యువెల్లరీ షాపులో జరిగిన సంఘటనను

# రాజకీయం చేయడం తగదు

దుండగులు అదను చూసి చోరీకి పాల్పడ్డారు..

ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి లు మాట్లాడిందాన్ని ఖండిస్తున్నాం..

ఖమాండ్ కంట్రోల్,సిసి కెమెరాలు అన్నీ పని చేస్తున్నాయి..

జ్యువెల్లరీ షాపు సంఘటనలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..



**కరీంనగర్ బ్యూరో, మే 03 (జనంసాక్షి):** పిఎంజే జ్యువెల్లరి షాపులో జరిగిన సంఘటన దురదృష్టకరం అని దుండగులను కఠినంగా శిక్షించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పోలీసులను కోరారు. దుండగులు అదను చూసి చోరీకి పాల్పడ్డారని షాపు ఉద్యోగులు ప్రతిఘటించగానే దుండగులు కాల్పులకు పాల్పడ్డారని త్వరలోనే దుండగులను పట్టుకోవడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి లు దీన్ని రాజకీయం చేయాలని చూడడం సరికాదని కేసీఆర్ పాలనలో చీమకు కూడా హాని జరుగలేదని ఈ సమయంలో డబ్బా కొట్టుకోవడం బాధాకరంఅని లెక్కలు పెట్టుకునే సమయం ఇది కాదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. జరిగిన సంఘటనను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని ఎప్పుడ ికప్పుడు పర్యవేక్షిస్తుందని దుండగులను పోలీసులు పట్టుకొని కఠినంగా శిక్షించి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనిచేస్తలేదని, సీసీ కెమెరాలు పనిచేస్తలేవని తప్పుడు సమాచారం ఇచ్చారని అన్నీ పని చేస్తున్నాయని వాటిని ఇంకా మెరుగు పరచడానికి పోలీసులతో సమన్వయం చేసి నిధులు కేటాయిస్తామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## చెరువుల నుండి మట్టి రవాణాపై కట్టుదిట్టమైన నియంత్రణలు

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి వాహనానికి ఫోటోగ్రఫీ, రసీదు తప్పనిసరి
- మానేరువాగు పరిధిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదు

వార్తా లోపలి పేజీలో

## సెన్సస్ 2027 విజయవంతానికి సమన్వయంతో ముందుకు సాగాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి గ్రామం, వార్డులో కనీసం 100 కుటుంబాలు స్వీయ గణన చేయాలి
- స్వీయ గణన 2027 పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

వార్తా లోపలి పేజీలో

### సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో

## పెద్దపెల్లి జిల్లా ముందంజ

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు
- మే 6న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలి
- రాష్ట్రంలో అగ్రస్థానంలో పెద్దపల్లి ఆసుపత్రి రైతులు పంట మార్పుపై దృష్టి పెట్టా
- పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన
- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



వార్తా లోపలి పేజీలో

## దేశాయిపేటలో గంజాయి పట్టివేత..

**జగిత్యాల జిల్లా క్రైమ్ 3 జనంసాక్షి**
మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలంలో గల దేశాయిపేట గ్రామ శివారులో ఈరోజు 03.05.2026 సాయంత్రం ముగ్గురు వ్యక్తుల నుంచి 60 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల వివరాలు..

1. పొన్నం కార్తీక్ బ/నీ గణేష్, 21 ఎతీబ, గౌడ్, కులవృత్తి ,దేశాయిపేట
2. కట్కం రణధీర్ బ/నీ రవి,23 ఎతీబ, పద్మశాలి, బీడీ కంపెనీ, దేశాయిపేట
3. కొప్పుల తరుణ్ బ/నీ దేవయ్య,26 ఎతీబ,ముదిరాజ్, సెంట్రింగ్ పని,కోరుట్ల

నిందితులు గత కొంతకాలంగా గంజాయి తాగడం, అమ్మడం చేస్తున్నారని సమాచారంతో ఈరోజు పట్టుకోవడం జరిగింది. వారి దగ్గర నుంచి 60 గ్రాముల గంజాయి తోపాటు ఒక మోటార్ సైకిల్, మూడు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడిపల్లి మరియు భీమారం మండలాల్లో గంజాయి తాగిన,అమ్మిన, కొన్న,కలిగి ఉన్న చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తాం. గంజాయి గురించి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## త్రుటిలో తప్పిన ఘోర పెను ప్రమాదం



**జగిత్యాల జిల్లా క్రైమ్ 3 జనంసాక్షి**
జగిత్యాల జిల్లాలో జిల్లా కేంద్రం నుండి సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు టైర్ బ్లాస్ట్ కావడంతో ప్రక్కనే ఉన్న స్తంభానికి హైదరాబాద్కు చెందిన శ్రుతన్ కారు ఢీకొట్టడంతో స్తంభం విరిగి రోడ్డు ప్రక్కన పడడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో కారులో ఉన్న మృత కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సారంగాపూర్ ఎస్సై కథనం ప్రకారం హైదరాబాద్కు చెందిన సృతన్ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దర్శించుకోవడానికి కుటుంబ సమేతంగా రాగా మధ్యలో టైర్ బ్లాస్ట్ కావడంతో స్తంభం విద్యుత్ వైర్లు క్రిందకు పడిపోగా కారులోని బెలూన్లు తెచ్చుకోవడంతో ఎలాంటి సంఘటన జరగలేదని సారంగాపూర్ ఎస్సై గీత చరవాణి ద్వారా జనం సాక్షికి వివరించారు. రోడ్డుకి ఇరువైపులా ఫారెస్ట్ ఉండడంతో సంబంధిత విద్యుత్ అధికారులు రోడ్డును ఆనుకొని విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పలు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పర్యాటకులకు వాహనదారులకు రవాణా సమయంలో ఎదురెదురుగా వాహనాలు రావడంతో రోడ్డు ప్రక్కనే స్తంభాలు ఉండడంతో పలు సంఘటనలు పలు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సంబంధిత విద్యుత్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తంగా చూడాలని సారంగాపూర్ మండలం ప్రజలు కోరారు.

### గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలి

# డాక్టర్ రాజేందర్ కుమార్



**ముస్తాబాద్ మే 03 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామస్తులు చిన్నప్పట్నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి డాక్టర్ కావాలని ఒక పట్టుదలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని ఒక సంకల్పంతో ఎమ్మెస్ సర్జరీ పూర్తి చేసుకొని పట్టా పొంది కొన్ని రోజులు ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేసి డాక్టర్ రాజేందర్ కూమర్ . ముస్తాబాద్ పట్టణంలో హాస్పిటల్ నిర్మాణం కొరకు మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో నూతన హాస్పిటల్ భవన నిర్మాణం కోసం భూమి పూజ చేసిన సందర్భంగా డాక్టర్ రాజేందర్ గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన. ముస్తాబాద్ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు,మాజీ సర్పంచ్లు ధమ్మ రవీందర్ రెడ్డి,ఈసారి కృష్ణ, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి,కస్తూరి శ్రీనివాస్ రెడ్డి,మెగాలిపువ్వ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో బీజేపీ నేత గృహప్రవేశం

### ఇందూర్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి



**సిరికొండ మే 3(జనం సాక్షి):** సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుడు మోహన్ గారి గృహప్రవేశ కార్యక్రమం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఇందూరు జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ కులాచారి గారు ముఖ్య అతిథిగా హాజరై, గృహ యజమానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు సమాజంలో సేవా భావంతో ముందుకు సాగాలని, ప్రతి నాయకుడు ప్రజలకు చేరువగా ఉండాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ బలపడటానికి బూత్ స్థాయి నాయకుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, బాబురావు దర్పల్లి మరియు బీజేపీ యువ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరి సమక్షంలో గృహప్రవేశం ఆనందభరిత వాతావరణంలో జరగగా, పార్టీ శ్రేణులు మోహన్ గారికి అభినందనలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్

# గౌరవ అధ్యక్షులుగా జాబు సతీష్



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా ఉప సర్పంచుల ఫోరమ్ గౌరవ అధ్యక్షులుగా కమాన్ పూర్ మండలంలోని సిద్ధిపల్లె గ్రామ మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్ ను రాష్ట్ర ఉప సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థాఫక అధ్యక్షులు రాములు నాయక్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలోని రుచి గ్రాండ్ బ్యాంక్వెంట్ హాల్లో జరిగిన ఉపసర్పంచుల ఆత్మీయ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచులందరూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. అలాగే ఉప సర్పంచుల ఫోరమ్ ఆధ్వర్యంలో సతీష్ కు శాలువాలు కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా సతీష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

### యుద్ధం సాకుతో కొందరు వ్యాపారులు

# కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు సమాచారం



**ముస్తాబాద్ మే 3 (జనం సాక్షి)** నూనె ధరల మంటలతో సామాన్యుల బడ్జెట్ తలకిందులై, పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇబ్బందులు తప్పడం లేదు.నెల రోజుల్లోనే కిలో నూనె ధర దాదాపు 22% పెరిగి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 200లకు చేరుకుంది. ఈ పరిస్థితుల వల్ల వంటింటి బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది.పట్టణం పరిధిలో వంట నూనె వంట ఇళ్లలో ఇజ్రాయెల్, అమెరికా–ఇరాన్ యుద్ధం మంటలు అంటుకుంటున్నాయి. అక్కడి యుద్ధం ఇక్కడ ఎఫెక్ట్ చూపిస్తోంది. ఈ దెబ్బకు వంట నూనెల ధరలు మండి పోతున్నాయి.యుద్ధం సాకుతో కొందరు వ్యాపారులు కృత్రిమ సృష్టిస్తున్నారు. దీంతో నెల రోజుల్లోనే కిలో నూనె ధర ఏకంగా 22 శాతం పెరిగి సామాన్యులకు షాకిస్తోంది. అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా ఓ వైపు రవాణా ఖర్చులు అమాంతం పెరిగిపోగా మరోవైపు గ్యాస్ధరనిప్పులుకక్కుతున్నాయి. ఇవి చాలవు అన్నట్లు ఇప్పుడు వంట నూనెల ధరలు అదే దారిలో పయణిస్తుండటంతో పేద,మధ్యతరగతికుటుంబాలు.బతుకీడ్చడంపెనుభారంగామారుతోంది .సన్ ఫ్లవర్ ఆయిల్ ధర రూ. 180 నుంచి 200 పెరిగింది. పామాయిల్ ధర రూ. 120 నుంచి రూ. 145, వేరుశనగ నూనె రూ. 15 నుంచి 20కి చేరుకుంది. ఇక 5 కిలోల డబ్బా రూ. 1000 నుంచి రూ. 1150 లకు 15 కిలోల టిన్ను(హోల్సేల్) రూ.2300 నుంచి రూ.2400 వరకు పెరిగింది. ఇక రైస్ బ్రౌన్ నూనె ధర లీటర్ రూ. 150 నుంచి రూ. 165కు, వనస్పతి ఆయిల్ లీటర్ రూ. 130 నుంచి రూ. 160కి, సోయాబీన్స్ ఆయిల్ రూ. 150 . 1703, .130 నుంచి రూ. 160 కి చేరుకుంది. ఇప్పటికే కమర్షియల్ సిలిండర్ ధరలు భారీగా పెరగడంతో ఓ వైపు బయట హోటళ్లు, రెస్టారెంట్లలో ధరలు పెరుగుతుండగా మరోవైపు వంటనూనెల ధరలు ఆకాశానికి అంటుతుండటంతో సామాన్యుల వంటింటి బడ్జెట్లో భారీగా మార్పులు వస్తున్నాయి. దీంతో అధికారులు రంగంలోకి దిగి కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై తనిఖీలు చేపట్టి ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

# వ్యవసాయ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎడపల్లి మండల ఏవో సిద్ధి రామేశ్వర్



**ఎడపల్లి, మే 3 ( జనంసాక్షి ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి మే 9 వ తేదీ వరకు రైతు వారము అనే కార్యక్రమము రైతు వేదికలో మరియు కాన్సెన్సీ రైతు వేదికలో జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎదపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధిరామేశ్వర్ ఆదివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈనెల 4వ తేదీన మండలంలోని జానకంపేట, ఎడపల్లి రైతు వేదికలో నేల ఆరోగ్య సంరక్షణ ఎరువుల యాజమాన్యం వరిలో సన్న రకాలు మరియు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే మే 5వ తేదీన బోధన్ కాన్సెన్సీ నందు ఉద్యానపంట సాగు ఆయిల్ పామ్ సాగు విస్తీరము పెంపుదల ప్రత్యామ్నాయ పంట సాగు గురించి తెలియజేయబడుతుందని, ఆరవ తేదీన బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక స్వల్పకాలిక పంట రుణములు సహకార సంఘాలు ఎఫ్ పి ఓల ద్వారా రైతులకు సేవలు వ్యవసాయ ఉత్పత్తిలో మార్కెటింగ్ అవకాశాల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. మే 7వ తేదీన విద్యుత్తు శాఖ, పీఎం కుసుం పథకం వ్యవసాయ యాంత్రికరణ డ్రోన్ల ప్రదర్శన చేయబడుతుందన్నారు. మే 8వ తేదీన పశు వర్ధక శాఖ మత్స్యశాఖ నీటిపారుదల శాఖ వారిచే రైతులకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. మే 9 వ తేదీన గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో చెరువులలో కంప చెట్లు మరియు గుర్రపు డెక్క తొలగింపు సమతుల్య నీటి వినియోగం కార్యాలయ శుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని రైతులందరూ జానకంపేట మరియు ఎడపల్లి రైతు వేదికలలో ఉదయము 9 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి సిద్ధి రామేశ్వర్ కోరారు.

# బర్ధిపూర్‌లో మేడే వారోత్సవాలు



**బోధన్, మే 3 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బర్ధిపూర్ గ్రామంలో మేడే వారోత్సవాల్లో భాగంగా ఆదివారం సిపిఐ ఎం పార్టీ జెండాను సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ లచ్చయ్య జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నిజామాబాద్ జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ, గతంలో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేసి నిజం షుగర్ ఫ్యాక్టరీ భూములు 9,000 ఎకరాలు రైతులకు ప్రజలకు పోరాటాల మూలంగా అప్పటి ప్రభుత్వాలు పంపిణీ చేయడం జరిగింది. అనేక గ్రామాలలో ఇంటి స్థల వాళ్ళ ఇల్లు నిర్మించుకోవడానికి లోన్లు ఇవ్వడం జరిగింది కానీ నేడు నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు భూమి పంపిణీ చేయడంలో పథకాలు కూడా ప్రజలకు ఇచ్చే దాంట్లో అనేక లోపాలు ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్నారు. కానీ ఎన్నికలలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడానికి అధికారంలోకి వచ్చినంక ప్రజలకు ఇచ్చిన హామీలు మర్చిపోయి ఒక పార్టీ పైన మరొక పార్టీ ఒక ప్రభుత్వం పైన మరొక పార్టీ ఆరోపణలు చేసుకుంటూ కాలమెల్ల తీసే ప్రయత్నం చేస్తున్నారో తప్ప ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయి వీటికి విరుగుడు ప్రజల ముందున్న ఏకైక దేశంలో రాష్ట్రంలో వామపక్ష పార్టీలని అధికారంలోకి తీసుకురావడమే ప్రజా సమస్యల పరిష్కారం కావడానికి అవకాశం ఉంటుంది దీన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి సుంకరి పోశెట్టి. పులేందర్. సాయికుమార్. లక్ష్మి. గంగామణి. సావిత్రి. పుష్ప. లాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ తండాలో యువత విజయాలకు ఘన సన్మానం -- గ్రామానికి గర్వకారణం



**సిరికొండ, మే 3( జనం సాక్షి):**ఈరోజు సర్పంచ్ తండా గ్రామపంచాయతీలో గ్రామానికి చెందిన యువత సాధించిన విజయాలను ఘనంగా సత్కరించే ఆనందకర కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి గర్వకారణంగా నిలిచిన మాలావత్ సుగుణ ఎస్బీఐ బ్యాంకులో క్లర్క్‌గా, భదావత్ శ్రీకాంత్ టీజీబీ బ్యాంకులో క్లర్క్‌గా ఉద్యోగాలు సాధించిన సందర్భంగా వారిని గ్రామ సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్, ఉపసర్పంచ్ గేని రామచందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అలాగే ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో జడ్పీహెచ్ఎస్ కొండాపూర్ పాఠశాలలో టాపర్‌గా నిలిచిన సర్పంచ్ తండాకు చెందిన భూక్యా ఇందు 563 మార్కులు సాధించడం విశేషం. అంతేకాకుండా మాలావత్ ప్రణవి (559), మేఘావత్ సంధ్య (555), మేఘావత్ శివప్రసాద్ (547), మలవత్ ఆంజనేయులు (532) మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులను కూడా గ్రామపంచాయతీ తరఫున సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్ మాట్లాడుతూ, "చదువే మన భవిష్యత్తుకు బలమైన ఆయుధం. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, అది చదువు పరమైనదైనా, ఆర్థిక పరమైనదైనా గ్రామపంచాయతీ తరఫున మేము అండగా ఉంటాం. మన గ్రామం నుంచి మరెందరో ఉన్నత స్థానాలకు చేరాలి" అని అన్నారు. ఉద్యోగాలు సాధించిన సుగుణ, శ్రీకాంత్‌లను అభినందిస్తూ, వారు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయులు బాదావత్ మోహన్, బాదావత్ మహిపాల్ మాట్లాడుతూ, "కష్టపడి చదివితే విజయం తప్పక లభిస్తుంది. ఈరోజు సత్కారం పొందిన యువత, విద్యార్థులు రేపటి తరాలకు స్ఫూర్తి. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని ప్రోత్సాహకరంగా మాట్లాడారు. విద్యార్థులు ఎదుర్కొన్న కష్టాలను వివరించి, మరింతో స్ఫూర్తిని నింపారు.

## రీజినల్ స్థాయి మేజర్ లీగ్ బేస్ బాల్ పోటీలకు సత్యశోధక్ జట్టు ఎంపిక



**సిరికొండ మే 3( జనం సాక్షి ).**ఈ నెల 4 నుండి 6 వరకు (సోమవారం నుండి బుధవారం) మహారాష్ట్రలోని కోపర్గావ్ లో జరిగే మేజర్ లీగ్ బేస్ బాల్ (ఏం. యల్. బి.) ఇండియా-2026 కప్ అండర్ 13 రీజినల్ స్థాయి పోటీలకు సత్యశోధక్ పాఠశాల జట్టు ఎంపికైనదని తెలుపుటకు సంతోషిస్తున్నాము. సత్యశోధక్ పాఠశాల జట్టులో బి. హర్షిత్, కె. అజయ్, యస్. సాత్విక్, ఆర్. నరేంద్ర, జి. విశాల్, సిచ్. శ్రీహిత్ రెడ్డి, బి. సాత్విక్ ,డి. రిశ్వంత్, జి. శరత్ చంద్ర, యస్. స్నేహిత్, డి. శ్రీకాంత్, డి. అన్వేష్ లు సభ్యులుగా కోచ్, మేనేజర్లుగా బాధవత్ సంతోష్, ఒరగంటి అంకిత్ వ్యవహరిస్తున్నారు . ఆదివారం కోపర్గావ్ రీజినల్ స్థాయికి ఎంపికైన సత్యశోధక్ పాఠశాల జట్టు విద్యార్థులను ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అభినందించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో మెలకువలను పాటిస్తూ ఉత్తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి విజయం సాధించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, జట్టు కోచ్, మేనేజర్లు సంతోష్, అంకిత్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్ లే



### విప్ లు నిత్యం ప్రజల్లో ఉండాలి
### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** హైదరాబాద్ లో శనివారం ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏర్పాటు చేసిన సమావేశంలో సహచర శాసనసభ, శాసనమండలి విప్ లతో కలిసి పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.రాష్ట్రంలో ప్రజా సమస్యలను విప్ లు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేసవి నేపథ్యంలో నియోజవర్గాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలకు తీసుకోవల్సిన చర్యలు, ధాన్యం సేకరణలో పురోగతి వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ లు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్థానిక జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సీఎం సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందన్న నమ్మకం ప్రజలకు కల్పించాలని సీఎం తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ విప్ లతో సమన్వయం చేసుకునేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వారంలో ఒక రోజు విప్ లకు అందుబాటులో ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రు నాయక్, వేముల వీరేశం, అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్ పాల్గొన్నారు.

## కోతులను తరిమేందుకు విన్నుతన రీతిలో కొండెంగా. వేషా ధారణ



**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని 12వ వా ర్డు రాజీవ్ రహదారి, స్వప్న కాలనీ, టౌన్ షిప్, సాయిబాబా టెంపుల్,జవహర్ నగర్ ప్రాంతా లలో గత కొన్ని రోజులుగా కోతుల బెడత తో అధికంగా ఉండడము తో ఆదివారం, సుల్తానాబాద్ 12 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ , మాజీ వార్డు సభ్యులు అమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాలలో కోతులను తరిమికొట్టెందుకు ఒక యువకుడికి కొండేంగ వేషాధరణ డ్రెస్ వేసి కోతుల ను తరిమి వేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు,అమిరిశెట్టి రాజలింగం, మాటేటి సంజీవ్, వినయ్, నయీమ్, టింకు, దొడ్ల సందీప్, పుప్పాల సురేష్ ,నోముల రాకేష్ ,లక్ష్మణ్, కుమార్, స్వామి, చైతన్య,సమీర్,కొలిపాక రాజకుమార్,జూపక స్వామి, సాయి,రాహుల్, శ్రీనివాస్ కాలనీ కి చెందిన మహిళలు యువకులు సుమారు 50 మంది కి పైగా పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇల్లు గృహా ప్రవేశం



**ముస్తాబాద్ మే 03 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో చాకలి శ్రావణి కృష్ణ ఇందిరమ్మండ్ల గృహప్రవేశానికి హాజరైన ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో కొంతమంది లేనిపోని మాటలు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓర్వలేక కాలయాపన మాటలు మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలకు ప్రతి కుటుంబానికి ఆసరుగా నిలుస్తూ ప్రభుత్వ పథకాలు అందించడం ఒక సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి , మాజీ ఎంపిటిసిలు రాజు, శీను , మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు రంజాన్ నరేష్, మిరుదొడ్డిబాను , గ్రామ శాఖ గూడూరు అధ్యక్షులు చాకలి బాబు , కొల్లాపురం రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ప్రశాంత్ , అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్ రెడ్డి , దేవరాజు రాజేందర్, ఉమేష్, గణేష్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పాల్గొనడం జరిగింది

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- **మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, సహకార సంఘ సీఈవో బూర్గు సంతోష్**



**సుల్తానాబాద్,మే 03(జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల రైతు వేదికల వద్ద అధికారులు శాస్త్రవేత్తలచే ఆధునిక వ్యవసాయ సాగు పద్ధతులు, పంటల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి, ప్రాథమిక సహకార సంఘ సుల్తానాబాద్ సీఈవో బూరుగు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు,ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించుటకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో రైతు వేదికల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబ దుతున్నట్లు తెలిపారు.మే 4వ తేదీ కనుకుల రైతు వేదిక,మే 5వ తేదీ సుద్దాల రైతు వేదిక, మే 6వ తేదీ అల్లీపూర్ రైతు వేదిక,మే 7వ తేదీ కాట్నపల్లి రైతు వేదిక,మే 8వ తేదీ గర్రెపల్లి రైతు వేదిక,మే 9వ తేదీ చిన్నకలువల రైతు వేదికల వద్ద సమావేశాలు ఉంటాయని వారు స్పష్టం చేశారు. గ్రామాల వారీగా రైతులు, రైతు వేదికల వద్ద కు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇట్టి సదవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, ఇతర సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య



**మల్లాపూర్, మే03 (జనంసాక్షి)** మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఒల్లే పురుశృతి తండ్రి రంగయ్యా ఎవరు లేని సమయంలో ఇంటిలోని కిచెన్ సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మల్లాపూర్ ఎస్హెచ్ఓ తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం ఒల్లెపు లక్ష్మి తండ్రి రంగయ్యా, వయస్సు40,వడ్డెర గ్రామం సిరిపూర్ కి ఒక కొడుకు మరియు కూతురుమృతురాలు ఒల్లెపు శృతి తండ్రి రంగయ్యా,వయస్సు 19,వడ్డెర గ్రామం సిరిపూర్ సంతానం. ఆమె ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ చదువుతున్నది. మృతురాలికి గత 7 నెలల కింద పాత దామరాజు పల్లి కి చెందిన మక్కల సాయికుమార్ తో ఎంగేజ్మెంట్ అయింది. ప్రస్తుతం అతను గల్ఫ్ దేశం బెహరాన్ లో ఉన్నాడు.అతను అక్కడ ఉండగానే గత రెండు రోజుల కింద అతడు ఉరి పెట్టుకుని చనిపోయినాడు. ఆ విషయం తెలిసిన మృతురాలు తనకు ఇష్టమైన మరియు పెళ్లి చేసుకుంటున్న వ్యక్తి చనిపోయినాడు అని తీవ్ర మనస్థాపానికి గురై తన ఇంటిలో ఉన్న కిచెన్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కి చీరతో ఉరి పెట్టుకుని చనిపోయినది అని మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ హెచ్ ఓ లక్సయ్య మల్లాపూర్ తెలిపినారు

# అడవి సోమన్ పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ రైతులు, హామలీలతో కలిసి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసి ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రకృతి రమణీయం కమనీయం



**3 జగిత్యాల జిల్లా** జగిత్యాల జిల్లాలోని రాయికల్ నుండి కోరుట్ల కు వెళ్లే మార్గమధ్యలో, సారంగాపూర్ నుండి బీర్పూర్ కు వెళ్ళు దారిలో, జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ మార్గము చెలగల్ నుండి ధరూర్ కు వెళ్లే మార్గంలో ఉన్న చెట్లు ఉన్న హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి రోడ్డుకిరువైపులా ప్రయాణికులను వేసవి రీత్యా అహ్లాదకరంగా ప్రకృతి రమణీయంగా కమనీయంగా కనువిందు చేస్తుంది. వేసవి రిత్యా బాటసారులు మూగజీవాలు సేద తీరుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు వృక్షాలుగా మారి కనువిందు చేయడం పట్ల వాతావరణ కాలుష్య నివారణ మూగ జీవరాశులకు పక్షులకు ఆవాసాలుగా మారి ప్రకృతి ఒడిలో సేద తీరుతున్నాయి.

# హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

- సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- సుందరగిరి హిందూ సమ్మేళనంలో కుమ్మరికుంట సుధాకర్ జీ

**చిగురుమామిడి మే3(జనంసాక్షి):** హిందూ సమ్మేళనం అనేది హిందువులలో ఐక్యతను పెంపొందించడం,సనాతన ధర్మం, సంస్కృతిని రక్షించడం వారిని ఒక శక్తిగా సంఘటితం చేయడం కోసమే హిందూ సమ్మేళనం సభలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క్ ప్రముక్ కుమ్మరి కుంట సుధాకర్ జీ తెలిపారు.శ్రీవెంకరేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉపమండల కేంద్రంలో హిందూ సమ్మేళనమును ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు.సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని,కుల,ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని,ఈ కాలంలో సంఘం దేశహితం,మాతృభూమి సేవ,హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు.వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సామాజిక సమరసత,సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ,పర్యావరణ సంరక్షణ,కుటుంబ ప్రబోధన్,



పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి,తిప్పర్తి రమాదేవిలు తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని,విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీరామోజు రాజ్కుమార్ సమితి బాధ్యులు,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, హనుమాన్ భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అరకొర జీతం అది కూడా ఇవ్వడం కష్టం

**గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి**

**ఇవ్వకుంటే మండల కార్యాలయాల ముందు ధర్నా సిఐటియు హెచ్చరిక**



**శంకరపట్నం మే 3 (జనంసాక్షి):** శంకరపట్నం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తీవ్రంగా విమర్శించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని ఆరోపించారు. జీతాలు అడిగితే వేధింపులకు గురిచేస్తూ, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పంచాయతీల్లో నిధులు ఉంటే వేతనాలు చెల్లించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, గ్రామస్థాయి కార్యదర్శులు పాలకవర్గంతో కుమ్మక్కై జీతాల చెల్లింపులో నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నెలకు రూ.9,500 చొప్పున ఇవ్వాల్సిన వేతనాలు రెండు, మూడు నెలలకు ఒకసారి చెల్లించడం వల్ల కార్మిక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయకపోతే ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి కోయడ సమ్మయ్య, ఉపాధ్యక్షులు చల్లూరి ఎల్లయ్య, కార్మికులు మదనక్క, లత, స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

**గన్నేరువరం, మే 3 (జనంసాక్షి):** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన న్యాత ప్రేమ్ సాగర్ వయస్సు (26) సం, మానసిక స్థితి బాగాలేక శనివారం రాత్రి సుమారు 11గంటలకు తన ఇంట్లోని కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో దూలానికి నవారు పట్టి తో ఆత్మహత్య చేసుకున్నాడు, మృతుడి తల్లి న్యాత దేవవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి. నరేందర్ రెడ్డి తెలిపారు.



# రసమయి సహకారంతో యువ ఆటగాళ్ళకు క్రికెట్ కిట్



**ఇల్లంతకుంట మే 3(జనం సాక్షి )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం యువ ఆటగాళ్ల క్రీడా ప్రతిభను వెలికితేసే ఉద్దేశ్యంతో,యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా గౌరవ మానకొండూర్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ రసమయి బాలకిషన్ సహకారంతో గౌరవ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి క్రికెట్ కిట్ పంపియడం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు క్రికెట్ క్రీడాకారులకు కిట్టు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌడిశెల జితేందర్ గౌడ్, మాతిరెడ్డి కిషన్ రెడ్డి,మీసరగండ్ల అనిల్ కుమార్,ఉప సర్పంచ్ ఎలవేణి రమేష్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ పసుల బాలరాజ్,మాజీ ఉప సర్పంచ్ ఎద్దు కుమార్,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొప్ప శ్రీనివాస్, పసుల బాబు,కేతిరెడ్డి సుధాకర్ రెడ్డి,ల్యాగల బాగయ్యా, మాతిరెడ్డి కిరణ్ రెడ్డి, పసుల నరసయ్యా, జనగం శ్రీనివాస్,గౌడిశెల రజనీకాంత్,పసుల రాజు, బొప్ప శ్రీకాంత్, కేతిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, గొల్లపల్లి మల్లేశం,పాశం మల్లారెడ్డి, సూర శ్రీకాంత్, గంట మల్లేశం, జక్కుల చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# 'ఖని'లో ఐఎన్‌టీయూసీ 79వ ఆవిర్బావ దినోత్సవం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
79వ ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డు చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ డాక్టర్ బి.జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక జానక్ భవన్‌లో వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ ఉపాధ్యక్షులు పి.ధర్మపురి మాట్లాడుతూ భారతీయ ప్రజలు స్వతంత్రం వైపు దూసుకుపోతున్న తరుణంలో 1947 మే 3న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టీయూసీ)ని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో స్థాపించారు. మొదటగా దీనికి అధ్యక్షుడిగా సురేష్‌చంద్ర ఎనర్జీని నియమించారన్నారు.ప్రజాస్వామ్య పద్ధతులు.. కార్మికులు, నాయకులు,కార్మికుల ప్రయోజనాలకు జాతీయవాద సంస్థను స్థాపించాయన్నారు.ఐఎన్‌టీయూసీని ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్‌లోఅప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు జీబీ కృపలాని సూచనలతో ఐఎన్‌టీయూసీని ఏర్పాటు చేయడం జరిగిందని ధర్మపురి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘంగా భారతదేశంలో మూడు కోట్ల 33 లక్షల సభ్యత్వం కలిగిన సంఘంగా ఏర్పడిందన్నారు.ప్రస్తుతం ఉన్న జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి ప్రపంచ కార్మిక సంఘాల ఉపాధ్యక్షులుగా పని చేస్తున్నారన్నారు.ఈ సంఘం ఏర్పడ్డ నాటి నుంచి భారతదేశంలో ఐదు లక్షల పరిశ్రమలను ఏర్పాటు చేసి కార్మిక పక్షపాతిగా నిలిచిందని



పి.ధర్మపురి తెలిపారు.ఈ కార్యక్రమానికి సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి దాస్,రీజనల్ జనరల్ సెక్రెటరీ టైసన్ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ రమేష్, ఆర్‌జీ–1 ఏరియా బ్రాంచ్ కార్యవర్గ సభ్యుడు ఖాదర్‌షరీఫ్,గడ్డం వెంకటేశ్వర్లు, వెంకటస్వామి, సత్యనారాయణ,తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణ జన సమితి 4వ రాష్ట్ర ప్లీనరీ సభను జయప్రదం చేయండి

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి..

గోదావరిఖని, జనంసాక్షి:
తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటానికి.. ప్రజాస్వామ్య తెలంగాణ సాధించటానికి.. సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కులు..భూగర్భ గనుల వెలికితీత..నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి తెలిపారు.ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన వాటిని



అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అన్ని సస్యశ్యామలంగా ఉంచాలని, ప్రజలు అన్ని విధాలుగా కలిసిబతికే తెలంగాణ కావాలని, ఆవంతరాలు లేని తెలంగాణకు కృషి చేయాలని సూచించారు.ప్రజలకు సమానమైన నియమావళికి ఉద్భవించిన తెలంగాణ జన సమితి నాలుగో ప్లీనరిని హైదరాబాద్ నక్లెస్ రోడ్‌లోని జలవిహార్‌లో ఈ నెల 12న పెద్ద ఎత్తున జరపటానికి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు ఇనుముల రాజమౌళి, తెలంగాణ సింగరేణి రాష్ట్ర ఉపాధ్యక్షులు సమ్ము రాజన్న, అసంఘటిత కార్మిక సంఘం నాయకులు బక్కి ఉదయ్, పులిపాక రమేష్, రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

# జోన్ చైర్పర్సన్‌కు అంతర్జాతీయ లీడర్‌షిప్ పురస్కారం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
లయన్స్ ఇంటర్నేషనల్.. మిషన్ 1.5కు లయన్ నార్ల ప్రసాద్ 320–జెడ్‌సీ చేసిన విశిష్ట సేవకు లయన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ పిన్..అభినందన లేఖను అంతర్జాతీయ నాయకత్వ ( ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ అవార్డు) పురస్కారాన్ని హైదరాబాద్ లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన 10వ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్ సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు




చేతుల మీదుగా ఇంటర్నేషనల్ లీడర్షిప్ అవార్డును అందించారు. 320–జెడ్‌సీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ సింహరాజుల కోదండ రాము ప్రత్యేకంగా అభినందిస్తూ.. అవసరంలో ఉన్నవారికి అందించిన అద్భుతమైన సేవకు ఈ నాయకత్వ పురస్కారం ఒక నిదర్శనమని,కృషి,కరుణ తోటి లయన్లకు, సమాజానికి, ప్రపంచానికి ఒక ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ముందుకు వేస్తున్న ధైర్యమైన అడుగులు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అలాగే జోన్ పరిధిలోని లయన్స్ క్లబ్బులు, గోదావరిఖని స్ఫూర్తి, గోదావరిఖని, లక్ష్మినగర్, గోదావరిఖని వాసవి, జ్యోతినగర్ ప్రగతి క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శి, కోశాదికారులు, లయన్ మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

## సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి

# సమ్మెకు సిద్ధంగా ఉండండి

❍ ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్ కార్మికులకు పిలుపు

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం (ఏఐటియుసి) మే రెండో వారంలో సమ్మె నోటీసు యాజమాన్యంకు ఇవ్వడం జరుగుతుందని, దీనిపై కలిసి వచ్చే కార్మిక సంఘాలతో మాట్లాడడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినప్పటికిని గత ఏడేనిమిది నెలల నుంచి పరిష్కారం చూపకుండా యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు.గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన తర్వాత నలుగురు డైరెక్టర్‌లు, ఇద్దరు సి అండ్ ఎండిలు, జిఎం (పర్సనల్) అధికారులు మారారని, దీని వల్ల కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా గతంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న వాటిని అమలు చేయడం లేదని, అదేవిధంగా మెడికల్ బోర్డు ను నిర్వహించడం లేదని, దీని కారణంగా చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యంతో బాదపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు పేర్కొన్నారు, వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి లో మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటు లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం జాప్యం చేస్తుందని వారు ఆరోపించారు. యాజమాన్యం వీరి సమస్య



పరిష్కారం కోసం అడ్వకేట్ జనరల్‌కు లీగల్ ఒపినీయన్ కోసం పంపి సంవత్సరం దాటినా ఇంతవరకు పరిష్కారం చూపకుండా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మారుపేర్లు విజిలెన్స్ డిపెండెంట్ లను వారి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే మారుపేర్లు విజిలెన్స్ డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా మైనింగ్,క్లరికల్, ట్రేడ్స్ మెన్ లకు చెందిన అనేక సమస్యలపై,సొంత ఇంటి పథకం అమలు చేయాలని, పెర్క్‌పై ఇన్‌కం టాక్స్ యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్‌తో, కొత్త గనులు ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన రూ.51 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, డిస్మిస్ కార్మికులకు ఒకసారి అవకాశం కల్పించాలని తదితర డిమాండ్‌లపై మే మొదటి వారంలోగా యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు సంఘంతో మాట్లాడి పరిష్కారం చేయాలని, లేకుంటే రెండో వారంలో సమ్మె నోటీసు ఇస్తామని, సమ్మెకు కలిసి వచ్చే కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాత సమ్మె తేది ప్రకటించి సింగరేణిలో సమ్మె సైరన్ మోగిస్తామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కోశాధికారి ఎస్.వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సెస్టోబాల్ క్రీడలకు గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థి ఎంపిక



పెద్దపల్లి,మే 03(జనంసాక్షి) :
గత నెల జగిత్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సెస్టో బాల్ క్రీడల్లో గాయత్రీ విద్యానికేతన్ హై స్కూల్,పెద్దపల్లి విద్యార్థి ఎస్. వర సిద్దు 9వ తరగతి పెద్దపెల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి, ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించాడు ఈనెల 5 నుండి 7 వరకు హైదరాబాదులో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈ ఏంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థిని అభినందించి జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ చాటాలని అన్నారు. ఈ విషయం పట్ల పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి , ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్ మరియు విద్యార్థి తండ్రి సంజీవ రాజ్ సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

# ఎంఎస్‌పీ కన్వీనర్‌గా రాజేశం

**గోదావరిఖని, జనంసాక్షి:**
మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్టు పార్టీ రామగుండం కార్పొరేషన్ ఏరియా కన్వీనర్‌గా ఎన్టీపీసీకి చెందిన రాచర్ల రాజేశం మాదిగను నియమిస్తున్నట్టు రామగుండం కార్పొరేషన్ ఏరియా ఇంచార్జి కన్నూరి ధర్మేందర్ మాదిగ ఆదివారం ఉత్తర్వులను అందించారు. రామగుండం ప్రాంతంలో ఉన్న 60 డివిజన్‌లలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పి అనుబంధ విగాల కమిటీలను కూడా పూర్తి చేయాలని నియామక ఉత్తర్వులో రాజేశంను ధర్మేందర్ ఆదేశించారు.నియామకాని సహకరించిన ఎంఎస్పి అధికార ప్రతినిది, మంద కుమార్ మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజమ్ వెంకట్‌స్వామి, ఎంఎస్పి పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఏకు శంకర్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మంథని చందు,లోకల్ నాయకత్వానికి రాజేశం కృతజ్ఞతలు తెలిపారు.

